తీపనూరులో సిపిఐ ముగ్గులపోటీలు

విశాలాంధ్ర-చిల్లకూరు: సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తీపనూరు గ్రామ శాఖ నాయకులు మస్తానయ్య , నరసమ్మ నాయకత్వంలో బుధవారం తీపనూరు గ్రామంలో ముగ్గుల పోటీలు జరిగాయి. మహిళలు అదిక సంఖ్యలో పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. సిపిఐ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జయలక్ష్మి, తిరుపతి జిల్లా అధ్యక్షులు చెంచమ్మ , కార్యదర్శి నదియా అత్యుత్తమ ప్రదర్శన కనవరిచిన కె. సుజనకు మొదటి బహుమతి , రెండవ బహుమతులు జి. సౌజన్య, డి. సుజనలకు , మూడవ బహుమతులు టీ. రాజేశ్వరి, ఎస్. దివ్య లకు , పోటీలలో పాల్గొన్న 24 మందికి కన్సోలేషన్ బహూమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జి. శశికుమార్, నగర కార్యదర్శి కాలేషా , మండల కార్యదర్శి జి. రమేష్, ఎఐవైఎఫ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. తిరుపతి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి సిహెచ్. ప్రభాకర్ ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు అందరినీ అభినందించారు.

ప్రగతిశీల భావాలకు పట్టుగొమ్మ అరసం

విశాలాంధ్ర - చిత్తూరు: తెలుగు నేలపై ప్రగతిశీల దృక్పథంలో ఏర్పడిన తొలి సాహితీ సంస్థ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) 80 ఏళ్లుగా సామాజిక విలువల ఉన్నతీకరణకు కృషి చేస్తుందని ,రాష్ట్ర అధ్యక్ష వర్గ సభ్యులు సాకం నాగరాజ అన్నారు. బుధవారం ఉదయం చిత్తూరు పట్టణంలోని ఎస్టీయూ కార్యాలయంలో జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా అరసం సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ ,దేశంలో పెచ్చు పెరిగిపోతున్న మతతత్వ ధోరణులను ప్రతిఘటించడం రచయితలు, కళాకా రులు, మేధావుల కర్తవ్యమన్నారు. రచయితలు సామాజిక న్యాయం కోసం ఏలుగెత్తాల్సిన సమయం ఆసన్న మైందన్నారు.ప్రశ్నించే గొంతులు లేకపోతే ప్రజాస్వామ్యానికి అర్థం లేదన్నారు. ఈ సమావేశంలో చిత్తూరు జిల్లా, తిరుపతి జిల్లాలకు నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వచ్చే నెలలో తెనాలిలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కవులు గంట మోహన్. యువ శ్రీ మురళి ,కిట్టన్న బాలసుబ్ర మణ్యం, గోవిందు, పల్లిపట్టి నాగరాజు ,బ్రహ్మానందం, వెంకటరత్నం, ఎస్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవరాజురెడ్డి,మోహన్,మదన్ మోహన్‌రెడ్డి,అన్నమయ్యజిల్లా అధ్యక్షులు జగన్మో హన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవశాస్త్ర రంగంలో ఆధునిక పోకడలు అవశ్యం

-రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నూతన పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో జీవశాస్త్ర రంగంలో ఆధునిక పోకడల అవశ్యం ఎంతైనా ఉందని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఓ. మహమ్మద్ హుస్సేన్ పేర్కొన్నారు. వర్సిటీలోని వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "బయాలజీ ఇన్ 21 సెంచరీ - ఆస్పెక్ట్స్ అండ్ ప్రాస్పెక్ట్స్ " అనే అంశంపై సైన్స్ అకాడమి రెండు వారాల అవగాహన తరగ తులు బుధవారం వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాల నందలి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం సెమినార్ హాల్లో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ జీవశాస్త్ర ప్రాముఖ్యతను, అందులో నానోటెక్నాలజీ పోషిస్తున్న పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో కోర్సు కో- ఆర్డినేటర్ డాక్టర్ ఎం. నాగలక్ష్మి దేవమ్మ, వృక్షశాస్త్ర బాగధిపతి ఆచార్య ఎస్. సావిత్రమ్మ, సిఐఎంఏపీ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ రాఘవేంద్ర, ఏటిఆర్ఈఈ హానోరరి సైంటిస్ట్ ఆచార్య కె.ఆర్. శివన్న, ఐఐఎస్ఏ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఎం. సంజప్ప, అధ్యాపకులు ఆచార్య టీ. విజయ, ఆచార్య జె. శ్రీరామ మూర్తి, డాక్టర్ జె. కామాక్షమ్మ, ఆచార్య ఎస్ డి ఎస్ మూర్తి, ఆచార్య టి. రమాశ్రీ, ఆచార్య ఉమామ హేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యుగపురుషుడు వర్ధంతి

విశాలాంధ్ర - బుచ్చినాయుడుకండ్రిగ : దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంగణం పక్కన బుధవారం తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు మావిళ్ళ పల్లి సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సుధాకర్ నాయుడు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమ కోసం శ్రమించిన శ్రామికుడు నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమ కోసం చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయన్నారు. ఈ కార్యక్రమం మండలపార్టీ సుంద్రయ్య, సుధాకర్ నాయుడు, శ్రీనివాసులు, రమేష్ బాబు, భాస్కర్ యాదవ్, రవి, పెంచలయ్య,వెం కటాచలం ఈశ్వయ్య, ధనజేయులు నాయుడు, రాజేంద్ర, రవి, వై మురళి, మణి, వెంకటయ్య, మునిరాజ్ నాయుడు, మనోహర్ నాయుడు, రవియాదవ్, గోపి, నాయకులు కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్

విశాలాంధ్ర-కోట: ప్రాంతీయ పార్టీ పెట్టి అధికారంలోకి రాగానే పేదలనాదుకునేందుకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని మండల కన్వీనర్ మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి సీనియర్ నాయకులు పలగాటి భాస్కర్ రెడ్డి జితేంద్ర రెడ్డిలు పేర్కొన్నారు కోటలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు షేక్ మస్తాన్ బాషా, మఱ్రిపోలయ్య,మఱ్రి అనిల్,సుధాకర్ రెడ్డి,కందల బాలకృష్ణ యాదవ్, చంద్రశేఖర్,తల్లం శ్రీనివాసులు, పలువురు కార్యకర్తలు, నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు ఎన్టీఆర్ : సుబ్రహ్మణ్యం నాయుడు

విశాలాంధ్ర- చంద్రగిరి: టిడిపి వ్యవస్థాపకుడు, తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు ఎన్టీఆర్ అని చంద్రగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు పేర్కొన్నారు.ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక పార్టీ అంబేద్కర్ విగ్రహం సర్కిల్లో టిడిపి నాయకులు,పార్టీ కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తన అద్భుతమైన నటనతో కళామతల్లిని మురిపించారన్నారు.అదేవిధంగా తన అద్భుతమైన పాలనతో ఆంధ్రప్రదేశ్లో రామరాజ్యాన్ని మరిపించారన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గౌస్ బాషా రమేష్ రెడ్డి, చంద్రమౌళి, సతీష్, మోహన్ రెడ్డి, బెల్లంకొండ రమేష్, అమ్ములు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వకుళామాత ఆలయంలో అర్ధరాత్రి చోరి

- సీసీటీవీలో రికార్డు అయిన దృశ్యాలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం పేరూరు బండపై వెలసిన వకుళామాత ఆలయ ంలో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది.హుండీని పగులగొట్టి అందులోని డబ్బులన్నింటినీ మూటగట్టుకొని దుండగుడు పారిపోయే ప్రయత్నం చేశాడు.తిరుపతి రూరల్ మండలం పేరూరు బండపై టీటీడీ అనుబంధ ఆలయమైన వకుళమాత ఆలయంలో బుధవారం రాత్రి చోరీకి జరిగింది.ఆలయం వెనుక వైపు కొండ ఎక్కి లోనికి ప్రవేశించిన దుండగుడు గడ్డ పారతో హుండీ తాళాలు వగులగొట్టాడు.హుండీలోని నగదును మూటగట్టి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. కానీ ఈ క్రమంలోనే మూట కిందపడిపోయింది. అలికిడి కావడంతో దొంగ పరారయ్యాడు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి.విషయం గుర్తించిన ఆలయ అధికారులు ఎంఆర్ పల్లి పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, టిటిడి విజిలెన్స్ సిబ్బంది,డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంలను రంగంలోకి దింపారు.వేలిముద్రలు సేకరించారు.నగదు మూటను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇంకేమైనా వస్తువులు చోరీకి గురయ్యాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఆలయ సిబ్బంది నిర్లక్ష్యంపై పోలీసు అధికారులు ఆరా తీస్తున్నారు.

షారులో వరుస ఆత్మహత్యల కలకలం

విశాలాంధ్ర - సుళ్లూరుపేట : భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోటలో ఆదివారం చింతామణి సి.ఐ.ఎస్.ఎఫ్ జవాన్ చెట్టుకి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. సోమవారం వికాస్ సింగ్ అనే సి.ఐ.ఎస్.ఎఫ్. ఎస్.ఐ తన డ్యూటీ రివాల్వర్ తో కాల్చుకొని ఆత్మహ త్యకు పాల్పడిన సంఘటన షారులో కలకలం లేపింది. వికాస్ సింగ్ భౌతికయాన్ని స్వగ్రామానికి తీసుకొంవెళ్లేందుకు వచ్చి అతని సతీమణి ప్రియా సింగ్ నర్మద గెస్ట్ హౌస్‌లో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.శ్రీహరికోటలోఇద్దరు జవాన్ల వరుస ఆత్మహ త్యలు కలవరపెడుతున్నాయి. వీరి ఆత్మహత్యలపై పలు కారణాలు వెలుగు చూస్తున్నాయి. కానిస్టేబుల్ చింతామణికి బలవంతంగా ఇష్టం లేని పెళ్లి నిశ్చయించడంతో తట్టుకోలేక ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలుస్తోంది.జవాను వికాస్ సింగ్ ఆత్మహత్యకు , అతని కుమారు డు ఆరోగ్య పరిస్థితి బాగాలేక ఉండడంతో మానసికంగా బాధపడుతూ, కుటుంబంలో చిన్న చిన్న సమస్యలు కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లు. పోలీసులు తెలిపారు. వికాస్ సింగ్ కు ముగ్గురు పిల్లలు కూడా ఉన్నట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మనోజ్ కుమార్ తెలిపారు.

నేటి నుండి 24 వరకు జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు

- గుడ్ సమారిటన్ ప్రోత్సాహక నగదు రూ. 5 వేలు

- యాక్సిడెంట్లలో గాయపడిన క్షతఘాత్రులకు గోల్డెన్ అవర్ లోపు ఆసుపత్రులలో చేర్పించి ప్రాణాలు కాపాడాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని, యాక్సిడెంట్లలో గాయపడిన క్షతఘాత్రులకు గోల్డెన్ అవర్ లోపు ఆసుపత్రులలో చేర్పించి ప్రాణాలు కాపాడడం మన అందరి భాద్యత అని, కోర్టులకు తిరగాల్సిన భయం ఇప్పుడు లేదని , పైగా పురస్కారం లభిస్తుందని జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతం చేయలని జిల్లా కలెక్టర్ కె.వెంకటమణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రోడ్డు భద్రత మరియు యాక్సిడెంట్ల నివారణ చర్యల పై నేషనల్ హైవే , ఆర్ అండ్ బి అధికారులు, డ్రైవర్లు, హెల్త్, పోలిస్, డి ఎల్ డి ఓ, రవాణా శాఖ అధికారులతో కలసి సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించుటకు జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు నేటి నుండి ఈ నెల 24 వరకు జరగనున్న నేపథ్యంలో ప్రజలలో, డ్రైవర్ లు, వాహనదారులలో రహదారి భద్రతపై విస్తృతస్థాయి అవగాహన కార్యక్రమాలు ప్రణాలికా బద్ధంగా చేపట్టి అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. ఈ వారోత్సవాలు "స్వచ్ఛత పఖ్వాడ- "యువశక్తిద్వారా సామాజిక మార్పు" అనే నినాదంతో చేపడుతున్నామని అన్నారు. పుత్తూరు -నాయుడుపేట రహదారుల పనులు పురోగతిలో ఉన్నాయని, ప్రమాదకర మలుపులు వద్ద భద్రతా పరమైన సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలలో చాలా మందికి రహదారి నియమావళి పై అవగాహన లేకపోవడం, డ్రైవర్ల అవగాహన లోపం, బాధ్యత రాహిత్యం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ద్విచక్ర వాహన ప్రయాణంలో ఇదిగా విధిగా హెల్మెట్ ధరించడం , ఫోర్ వీలర్ ప్రయాణంలో సీటు బెల్టు ధరించడం తప్పనిసరి అని నిర్లక్ష్యంగా వ్యవహరించినచో జరిమానాలు విధించాలని అన్నారు. రహదారి ప్రమాదాలలో టూ, ఫోర్ వీలర్ మరణాల సంఖ్య ఎక్కువగా ఉన్నదని నిబంధనల మేరకు కఠినంగా రోడ్డు భద్రతా నియమావళి అములు చేయాలని , రాత్రివేళ జాతీయ రాష్ట్ర రహదారులపై ఎట్టిపరిస్థిల్లో వాహనాలు నిలవరాదని ఇవి రహదారి ప్రమాదాలకు ముఖ్య కారణమవుతున్నాయని అన్నారు. తప్పనిసరిగా అన్ని వాహనాల వెనుక వైపున రేడియం స్టిక్కర్ ఏర్పాటు చేసుకునేలా సంబంధిత రవాణాశాఖ, పోలీసు అధికారులు చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో గ్రామాల , మండలాల వారిగా సంబందిత అధికారులు సమన్వయంతో భద్రతా లోపాలు గల ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలపై ఒక సమగ్ర ప్రణాళిక అవసరమని అన్నారు. అవసరమైన మరమ్మతులు చర్యలు చేపట్టి, అధికారుల స్థాయిలో వీలుకాని వాటిపై నివేదిక ఇవ్వగలిగితే సంబంధిత నేషనల్ హైవేస్, ఆర్ బి , మునిసిపల్, ఆర్ అండ్ బి , ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్షించి వాటి అమలుకు సత్వర చర్యలు చేపడుతామని అన్నారు. మునిసిపల్ పంచాయతి అధికారులు రోడ్లపై ఏర్పడ్డ గుంతలను గుర్తించి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసే విధంగా ఉండాలని అవసరమున్న చోట విద్యుత్ దీపాల ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గుడ్ సమారిటన్ స్కీం కింద ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సకాలంలో గోల్డెన్ హవర్ లో ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేసి ఆసుపత్రులకు తరలించిన వారికీ ప్రోత్సాహకంగా రూ.5 వేలు అందించబడుతుందని, ప్రతి పౌరుడు భాద్యతతో వ్యవహరించి ప్రమాద బాదితులకు అండగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇలాంటి గుడ్ సమారిటన్ ల వివరాలను పోలీసులు నిర్బందించి తీసుకోవడానికి కోర్టుకు రావాలని ఇబ్బంది పెట్టడం జరగదని అన్నారు. పోలీసులు తదనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. క్షతగాత్రులను చేర్చిన ఆసుపత్రులలో ప్రమాద బాదితుల వివరాలు కేంద్ర ప్రభుత్వం ఎన్.ఐ.సి వరి ఐరాడ్ యాప్ లో నమోదు చేయడం ద్వారా జాతీయ స్థాయి వరకు ఈ వివరాలు అందుబాటులో ఖచ్చితత్వంతో ఉంటాయని సంబంధిత డాక్టర్ లు దీనిపై పూర్తి అవగాహనతో ఉండాలని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఆసుపత్రిలో గుడ్ సమ్మారిటన్ పథకం గురించి అందరికీ కనపడే విధంగా వివరాలను పొందుపరచాలని అన్నారు.గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది వాలంటిర్లు, ఎన్.జి.ఓ లు అవగాహన కలిగి ఉన్నారని వారు గుడ్ సమారటన్ గా క్షతగాత్రులకు వారి వంతు సహాయంగా ఆస్పత్రులకు తరలించే కార్యక్రమం లో పాలు పంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గతంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ ప్రమాదకర ప్రాంతాలతో పాటుమండలంలో యాక్సిడెంట్ లకు అవకాశమున్న ప్రాంతాలను మండల టీం గుర్తించి వాటి నివారణకు చర్యలు చేపట్టాలని సంబందిత ప్రాంతాల్లో సైన్ బోర్డు ఏర్పాటు, స్పీడ్ బ్రేకర్లు, జీబ్రా లైన్ లు, లైటింగ్ తదితర అంశాలపై ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జాతీయ వారి భద్రత వారోత్సవాల మీద కరపత్రాలను విడుదల చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి సీతారాం రెడ్డి, ట్రాఫిక్ డిఎస్పి విజయ్, డి.ఎల్.డి.ఓ సుశీల దేవి, రవాణా శాఖ ఎం.వి.ఐ లు, ఎస్.హెచ్.ఓ లు, ఎన్ హెచ్ , అర్ అండ్ బి అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన డ్రైనేజ్, సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేసిన మంత్రి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ పుత్తూరు మండల పరిధిలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా గారు పుత్తూరు రూరల్ మండలం తిరుమల కుప్పం సచివాలయం పరిధిలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో 20 లక్షల రూపాయల మరియు 10 లక్షల రూపాయలు ఎమ్మెల్యే ఫండ్స్ తో మంజూరైనా డ్రైనేజ్ మరియు సిమెంట్ రోడ్ల మరియు పైపులైన్ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. నిరుపేదల గృహాలకు ఉచితంగా సిమెంట్ పంపిణి చేసిన మంత్రి ఆర్.కె. రోజా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా వడమాలపేట మండలం బట్టి కండ్రిగ గ్రామంలో ఏ.ఎం పురం మరియు నారాయణ పురం గ్రామాలకు చెందిన 25 నిరుపేద ఎస్.సి, ఎస్.టీ కుటుంబాల వారికీ రోజా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అసంపూర్ణ గృహ నిర్మాణాల కోసం ఉచితంగా 700 బస్తాల సిమెంట్ బస్తాలను బుధవారం పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో వడమాలపేట ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, రాష్ట్ర డైరెక్టర్లు , కమిటీ చైర్మన్లు, సభ్యులు, వైస్సార్సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మండల అధికారులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో విశాలాంధ్ర గూడూరు నియోజకవర్గ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, ఆర్డీఓ ఎం. కిరణ్ కుమార్, డీఎస్పీ ఎం. సూర్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తోట సాయినాథ్, బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రజల పక్షాన ఉంటూ ప్రజా సమస్యలను ప్రచురించే పత్రిక విశాలాంధ్ర అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

జీ తెలుగులో 'శుభస్య శీఘ్రం' సీరియల్ ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి : జీ తెలుగు ఛానల్ లో నూతన సంవత్సర సంక్రాంతి కానుకగా ఇప్పుడు 'శుభస్య శీఘ్రం' అనే కొత్త సీరియల్ ను ప్రారంభిస్తున్నట్టు ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు. ఒక మధ్య తరగతి తల్లికి అండగా ఉండే కూతురు తన కుటుంబాన్ని ఆపదల నుండి ఎలా కాపాడుకుందనే ఆసక్తికర కథాంశంతో 'శుభస్య శీఘ్రం' రూపొందిందన్నారు. కుటుంబమే ప్రధానంగా భావించే హీరో జీవితంలో కృష్ణ ఎంట్రీతో ఏం జరిగింది. ద్వేషంగా మొదలైన పరిచయంలో ప్రేమ ఎలా చిగురించింది. ఉప్పు, నిప్పులా ఉండేవారిద్దరిని ప్రేమ ఎలా ఒకటి చేసింది? అనేది తెర పై చూడాలన్నారు. ఈ నెల 23 నుంచి ప్రసారం అవుతుందన్నారు. బుల్లితెరపై ఎన్నో ఏళ్లుగా ప్రేక్షకులను మెప్పిస్తున్న సాండ్ర జయచంద్రన్ , భావన, ఉమాదేవి ఈ సీరియల్లో ప్రధానపాత్రల్లో నటిస్తున్నారని, 'శుభస్య శీఘ్రం' ప్రారంభంతో 'దేవతలారా దీవించండి' సాయంత్రం 6 గంటలకు, 'రాధమ్మ కూతురు' సాయంత్రం 6:30 గంటలకు ప్రసారం కానున్నాయన్నారు. 'శుభస్య శీఘ్రం' రాత్రి 7 గంటలకు ప్రసారం కానుందని తెలిపారు.

నందమూరి ఆశయ సాధనకు కృషి చేద్దాం: బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ నాయకురాలు, దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం శ్రీకాళహస్తిలో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రామరాజ్యం స్థాపించిన ఘనత ఎన్టీరామారావుకే దక్కుతుందన్నారు. ఆయన ఆశయాలు బ్రతకాలంటే తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారం లోకి రావాలన్నారు. అందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడై పనిచేయాలని బృందమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు విజయకుమార్, గాలి చలపతినాయుడు, దశరథాచారి, చెంచయ్యనా యుడు, రాంబాబునాయుడు, మిన్నల రవి, కంఠా రమేష్, షాకీరాలీ, కాసరం రమేష్, వజ్రం కిషోర్, రామచంద్రయ్య, గోపీనాథ్, ప్రతాప్, జిలానీ బాషా, అస్మత్, చక్రాల ఉష, రేణుకాదేవి, ఊహ, జయశ్రీ, భాస్కరగౌడ్, ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఆహ్వానం

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని పెళ్లకూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఆహ్వానము జయ జయ రావు కు వినతిపత్రం అందించడం జరిగింది. అనగారి నిమ్మజాతుల మార్గదర్శకుడు భారత రాజ్యాంగ నిర్మాత నాయకోవిదుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జనవరి 26వ తేదీ పెళ్ళకూరు గ్రామంలో బిఆర్ అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నత ఆశలతో దేశంలో కుల వ్యవస్థను నిర్మూలం చేయాలని రాజ్యాంగంలో 'రాజ్యాంగ పరిహారం 'గురించి వివరంగా చెప్పడం భావ ప్రకటన స్వేచ్ఛకు ఆయన సర్వోన్నత స్థానం ఇచ్చారన్న విషయం మనం గుర్తు చేసుకోవాలి దళితుల హక్కులను విసిదీకరించి దళితుల అభివృద్ధికి పాటుపడ్డ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత గిరిజన మైనార్టీలకు, బిసి మరియు ఓసి మహిళలకు ఆదర్శనీయుడైన డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహ ఆవిష్కరణకు పెళ్లకూరు గ్రామం మండలంలోని యువత మేధావులు మరియు ఆలోచన పరులైన ప్రతి ఒక్కరూ హాజరు కార్యక్రమానికి జయప్రదం చేయాలని కోరుతున్నారు. దళితుల ఆలయ ప్రవేశం పొందడం బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన ఆశయాలను ఉన్నత విలువలను గౌరవిద్దాం ఆయన ఆశయాలను అనుగుణంగా కలిసి నడుద్దాం మన హక్కులను కాపాడుకుందాం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమిటీ పెళ్లకూరు గ్రామం అందరూఆహ్వానితులే.ఈకార్యక్రమంలోయాగానిజాకబ్, వెంకటయ్య, రమణయ్య, తిరుపాల్ పాల్గొన్నారు.

బుద్ధిమాంద్యం యువకుడి పింఛన్ తొలగించారయ్యా

పరిశీలిస్తామన్న అధికారులు పట్టించుకోవడం లేదు - పేదల గోడు ప్రభుత్వానికి పట్టడం లేదు

పింఛన్ తొలగింపుపై మాజీ మంత్రికి మొర పెట్టుకున్న బాధితులు

విశాలాంధ్ర - పలమనేరు: బుద్ధి మాంద్యంతో బాధపడుతున్న తమ బిడ్డ పింఛన్ నిష్కరణంగా తొలగించారని బాధితులు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డికి బుధవారం మొర పెట్టుకున్నారు. పలమనేరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయనకు ఈ సందర్భంగా వారి గోడు వెళ్ళబోసుకు న్నారు. పలమనేరు మున్సిపల్ పరిధిలోని 24వ వార్డుకు చెందిన శీనా,శోభాలకు చెందిన తమ కుమారుడు నవీన్(18) బుద్ధిమాంద్యంతో బాధ పడుతూ ఉండడంతో ఇప్పటిదాకా పింఛన్ అందుతూ ఉండేది అన్నారు. అయితే తమకు ఇల్లు సాకును చూపుతూ ఆ పింఛన్ను తొలగించనున్నట్లు నోటీసులు అందించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి పెద్ద దిక్కైన శీనా సైతం గుండెజబ్బుతో బాధపడుతున్నాడని దీంతో శోభా కష్టపడితే గానీ కడుపు నింపుకునే పరిస్థితి లేదంటూ కన్నీటి పర్యంతమయ్యారు. నవీన్ కు వస్తున్న పింఛన్ సొమ్ము కుటుంబానికి కాస్త ఆసరాగా ఉండేదని ఇప్పుడు దాన్ని తొలగించేశారని కంటతడి పెట్టారు. దీనిపై అధికారులకు విన్నవించిన పరిశీలిస్తామని చెప్పి రోజులు గడుస్తున్నా ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన మాజీ మంత్రి ఇలాంటి నిజమైన లబ్ధిదారులకు పెన్షన్ తొలగించడం చాలా బాధాకరమని అధికారులు స్పందించి వెంటనే బాధితులకు పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జెన్ అకాడమీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి, ఎంపి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఆంధ్రప్రదేశ్ మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి తిరుపతి లోని వారి స్వగృహము నందు బుధవారం జెన్ అకాడమీ ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ ను వైసిపి జిడి నెల్లూరు నాయకులు జెన్ అకాడమీ అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి,కార్యదర్శి కిరణ్ కుమార్ చీనేపల్లి లు ఆవిష్కరించారు. జెన్ అకాడమీ క్రీడలకు చేస్తున్న సేవలను మిథున్ రెడ్డి అభినందించి క్రీడలకు తనవంతు సహాయాన్ని అందిస్తాను అని మాటిచ్చారు.

హైవేలో విద్యుత్ దీపాల సమస్య పరిష్కరించిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు

- జిల్లా సహాయ కార్యదర్శి సర్దార్ శివ

విశాలాంధ్ర -తిరుపతి: తిరుపతి - చిత్తూరు బ్యెపాస్ రోడ్డులో రామాపురం వెళ్లే కూడలిలో వీధి ల్యెట్లు ఏర్పాటు చేయించిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణరారెడ్డికి ఎఐటియుసి నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి సర్దార్ శివ నేతృత్వంలో నాయకులు బాలాజీ, శ్రీనివాసులు, మీనాక్షి, సరిత తదితరలు బుధవారం ఉదయం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి, శాలువా కప్పి సత్కించారు. ముత్యాలరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ దాటిన తరువాత బ్యెపాస్ రోడ్డులో వచ్చే కూడలిలో విద్యుత్ దీపాలు వెలగక పోవడంతో తరచూ ప్రమాదాలు జరిగేవి. ఈ ప్రమాదాల్లో చాలామంది ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిస్థితిని గమనించిన ఎఐటియుసి నాయకులు ఈ కూడలిలో విధి దీపాలు ఏర్పాటు చేయాల్సిందిగా కలెక్టర్‌ను కలిసి గతంలో వినతిపత్రం సమర్పించారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ వెంకటరమణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించి సదరు కూడలి లో వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. దీంతో వాహనదారులు, పాదచారులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. ఈ నేపథ్యంలో ఏఐటియుసి నాయకులు కలెక్టర్‌ను సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇన్ ప్రిన్సిపల్ లేఓట్ ప్యాట్రన్‌పై అభ్యంతరాలు తెలుపండి: కమిషనర్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పురపాలక సంఘము పరిధిలో గల శ్రీకాళహస్తి రెవెన్యూ నెం: 155/3, 157/1,2,3,4,5 , 159/2(పార్టు) అండ్ 164/2,3 లలో భూమిపై ఇన్ ప్రిన్సిపల్ లేఓట్ ప్యాట్రన్ చేసియున్నారని, దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపాలని కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఇన్ ప్రిన్సిపల్ లేఓట్ ప్యాట్రన్ కరప్రతాలను పురపాలక సిబ్బంది విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి పురపాలక సంఘము పరిధిలో గల శ్రీకాళహస్తి రెవెన్యూ నెం: 155/3, 157/1,2,3,4,5 , 159/2(పార్టు), 164/2,3 లలో భూమికి లేఅవుట్ రెగ్యులరేజషన్ స్కీం క్రింద ప్రభుత్వ జీ.వొ.నెం: 10, తేది: 10-01-2020 మేరకు తిరుపతి అర్బన్ డెవలెప్ మెంట్ అథారిటీ (తుడ) వారిచే ఇన్ ప్రిన్సిపల్ లేఓట్ ప్యాట్రన్ నెం:ఐపిఎల్‌పి2020/టియుడిఎ /ఎస్‌కెఎల్‌టి/ 000949, ఐపిఎల్‌పి2020/తుడ/ఎస్‌కెఎల్‌టి /000950, ఐపిఎల్‌పి 2020/తుడ/ఎస్‌కెఎల్‌టి/ 000958, ఐపిఎల్‌పి 2020/తుడ/ ఎస్‌కెఎ ల్‌టి/ 000954 అప్రూవల్ చేసియున్నారని తెలిపారు. కావున పట్టణ ప్రజలు పై తెలిపిన ఇన్ ప్రిన్సివల్ లేఓట్ ప్యాట్రన్ పైన ఏమైన అభ్యంతరములు ఉన్నచో ఈ దినము నుండి 15రోజులలోగా పురపా లక సంఘ కార్యాలయము నందు వ్రాతపూర్వకముగా తెలియజేయవలసినదిగా కమిషనర్ కోరారు.

సూళ్లూరుపేట జ్యూవెలరీని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పట్టణం లోని పాండురంగ స్వామి ఆలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సూళ్లూరుపేట జువెలరీస్ బంగారు ఆభరణాల షో రూమ్ ను శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య చేతులు మీదుగా ప్రారంభించారు, సులూరుపేట జువెలరీ షాప్ అధినేత మాట్లాడుతూ చెన్నై ,నెల్లూరు వంటి పెద్ద నగరాలకు దీటుగా ఇక్కడ బంగారు ఆభరణాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. వివాహాది శుభకార్యాలకు ఇక పెద్ద పెద్ద నగరాలకు వెళ్లకుండా సూళ్లూరుపేట పరిసర ప్రాంత ప్రజలు సూళ్లూరుపేట లోనే వారికీ నచ్చిన మెచ్చిన బంగారు ఆభరణాలను సరసమైన ధరలకు కొనుగోలు చేసుకునే వెసులుబాటు సూళ్లూరుపేట జ్యూవెలరీ వారు కల్పిస్తున్నారు, కేవలం బంగారు అభరణాలు కాకుండా వెండి వస్తువులు తో పాటు వెండి పై బంగారు పూత వేసిన ఆభరణాలను కూడా ఇక్క అందుబాటులోకి తెచ్చారు ,అలాగే డైమండ్ ఆభరణాలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి అధునాతన డిజైన్లు అందుబాటులోకి తెచ్చి ఉన్నారు, తక్కువ బరువు (లైట్ వైట్) బంగారు ఆభరణాలు కూడా ఉన్నాయ్, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, వైసీపీ నేతలు జెట్టి వేణు యాదవ్, కౌన్సిలర్ మిజురు రామకృష్ణ రెడ్డి, ఆంజనేయ స్వామి ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు అయిత శ్రీధర్, వైసీపీనేతలుఅలవలసురేష్,కాకిశ్రీరామమూర్తి,మాజీ కౌన్సిలర్ పాల మురళి తదితరులు పాల్గొన్నారు.

తారక రామారావు 27వ వర్ధంతి

విశాలాంధ్ర - ఏర్పేడు: ఏర్పేడు మండల కేంద్రంలో స్వర్గీయ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సంద ర్భంగా ఏర్పేడు మండల కేంద్రంలో అధ్యక్షులు నైనారు పొన్నారావు ఉపాధ్యక్షులు చెవిరెడ్డిశివాజీరెడ్డి ఆధ్వర్యంలో తారకరామారావు చిత్ర ప టానికి నివాళులు అర్పించి అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జట్పీటిసి సభ్యులు మునిరంగారెడ్డి రెడ్డివారి గురవారెడ్డి ఆర్ సుబ్రమణ్యం కృష్ణ వేని నాగేశ్వ రరావు గుణయాదవ్ కందాటి మహేశ్ రెడ్డి చెవిరెడ్డి గోపాల్‌రెడ్డి కాయం నిరంజన్ వెంకట రమణ శ్రీనివాసులు వెంకటయ్య రవి దొరస్వామిరెడ్డి మునయ్య రమణ తదితర కార్యక ర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలోని బుధవారం ఉదయం రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా పరిపాలనలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చిన తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు తెలుగు ప్రజలకు చిరస్మరణీయుడని నగరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు పోతుగుంట విజయ్ బాబు అన్నారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతిని బుధవారం పట్టణంలోని ఎంబి రోడ్ లో తన కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు. ఆయన ఆశయాల సాధనకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి రవినాయుడు, మాజీ ఎంపీటీసీ దనపాల్, కె వి పి ఎస్ డైరెక్టర్ సుమన్ నాయుడు,మాజీ కౌన్సిలర్ గోపి,దయాలన్, సుబ్రహ్మ ణ్యం, రవియాదవ్, సదాశివ,చాను, మేఘనాథ్, పోతుగుంట కిష్ట, టైల్స్ సుధ,సంఘనాథ్,రమేష్, శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

వాలంటీర్‌కు ఉద్యోగ నియమ పత్రం అందజేత

విశాలాంధ్ర - పుంగనూరు :మండలంలోని భీమగాని పల్లి పంచాయతీ పరిధిలో వాలంటీర్ గా పని చేయడానికి నిరుద్యోగ యువతి గాయత్రీకు బుధవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భాస్కర్ రెడ్డి ఉద్యోగానియమ పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా వాలంటీర్ పనిచేయాలని సూచించారు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా పనిచేయాలని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం మీకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజాసేవకు అంకితం కావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో రాజేశ్వరి వైసిపి యువ నాయకులు రాజశేఖరరెడ్డి సర్పంచ్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

హెూటళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు నగర పరిధిలోని పలు హెూటలను నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ బుధవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేశారు. కొంగారెడ్డిపల్లి లోని ప్రముఖ హెూటల్ లో ఫ్రిజ్లో కుళ్ళిన మాంసము రొయ్యలను గుర్తించారు దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హెూటల్ సీజ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మెయిన్ రోడ్ లోనే మరి ప్రముఖ హెూటల్ ను తనిఖీ చేసి వంట గదిలో వాతావరణం పరిశుభ్రంగా లేని కారణంగా నోటీసు జారీ చేశారు. నగరంలో హెూటల్ యాజమాన్యాలు వంట గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మాంసం ఇతర పదార్థాలను నిల్వ ఉంచరాదని అదేంచారు. నిబంధన అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా.లోకేష్, ఏసీబీ రామకృష్ణుడు, సానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం, నరసింహ, ప్రజారోగ్య, రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

అందరికీ ఇళ్ల నిర్మాణం కోసమే స్థల పరిశీలన: మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణ పరిధిలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు స్థలాల ఏర్పాటు కోసం మండలంలోని గూడూరుపల్లి సమీపాన ప్రభుత్వ స్థలాన్ని బుధవారం రోజున మున్సిపల్ చైర్మన్ హలీమ్ భాష కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి తాసిల్దార్ సీతారాం పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఉన్న ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇళ్ళ స్థలాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోకసభ ప్యానల్ స్పీకర్ వైసిపి పక్షనేత పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి సూచించడంతో బుధవారం రోజున ఖాళీ స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు ఇక్కడ ఇల్లు లేని వారందరికీ స్థలాన్ని ఇవ్వడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇల్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు గతంలో కూడా ఇదే ప్రాంతంలో దాదాపు 4000 వేల మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ని కలిసిన పులిచెర్ల మండల ఉపాధ్యక్షుడు ఇనాయ్ తుల్లా

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:- నారావారిపల్లెలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ను పులిచెర్ల మండల టిడిపి ఉపాధ్యక్షుడు ఇనాయ్ తుల్లా కలిశారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటామని పార్టీని బలోపేతం చేసి టిడిపి గెలుపునకు ముందుండి పోరాడాలని తెలిపారు.

మునెమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎంపిపి

విశాలాంధ్ర - పుంగనూరు : మండలంలోని సింగిరిగుంట పంచాయతీ పరిధిలో ఉన్న మర్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర ప్రజలకు సుపరిచితుడు అంజిరెడ్డి తాత సతీమణి మునెమ్మ మృతి చెందడంతో ఆమె భౌతికకాయాన్ని బుధవారం రోజున మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి వైసీపీ యువ నాయకులు రాజశేఖరరెడ్డి సందర్శించి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అంజి రెడ్డి మాకు మంచి ఆత్మీయుడు కావడంతోపాటు నేను ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయతీకి సంబంధించిన వ్యక్తి కావడంతో వారి భార్య భౌతిక కాయానికి నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఆ దేవదేవుని ఆశీస్సులతో మునెమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను అన్నారు.

వేమన పద్యాలు దారి చూపే నేస్తాలు

విశాలాంధ్ర-పలమనేరు: వేమన పద్యాలు దారి చూపే నేస్తాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసీనాథం నాయుడు తెలిపారు బుధవారం స్థానిక కళామందిరంలో వేమన జయంతిని పురస్కరించుకొని ముందస్తుగావిద్యార్థులకు వేమన పద్య పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమన జీవిత సత్యాలనుఆట వెలదుల రూపంలోఆయనకు అందించారన్నారు. ధారణ శక్తి బాగున్నవారు అన్నింట ముందుకెళ్లతారన్నారు.పద్యాల పోటీకి వివిధ ప్రాంతాల నుంచి 70 మంది పిల్లలు హాజరయ్యారు. వీరిలోఎక్కువ పద్యాలు చెప్పిన జైవర్ధన్,సాయి ధ్యాన్ చంద్,మానస, నేహా, చరిష్మా బాను,సాత్విక, వర్షిణి, డింపుల్,మోహన్ కృష్ణ, పిరుదోష్ లకు నగదు పురస్కారాలను రత్న బయోటెక్ అధినేత గంగిరెడ్డి,శ్రీపురం సీతారామయ్య అందించారు. పాల్గొన్న పిల్లలందరకు జ్ఞాపిక ప్రశంస పత్రం పుస్తకం కలం లను బహుమతులుగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి తరపున సంస్థ కార్యదర్శి పుష్ప అందించారు. అనంతరం అమ్మబడి నిర్వాహకులు పద్మనాభ నాయుడు, తిరుపతికి చెందిన కవి డాక్టర్ మౌనికాలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్ రెడ్డి,చంద్రశేఖరయ్య, గిరిధర్ మూర్తి, గురుమూర్తి, బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

కనుమ పండుగలో వాసవి క్లబ్ వనిత

విశాలాంధ్ర-పలమనేరు : కనుమపండుగ సందర్భంగా వాసవి క్లబ్ వనిత పలమనేరు వారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి మహాలక్ష్మి పూజ చేసి భోగి మంటలు వేసి గొబ్బెమ్మల కొలవ తీర్చి ఆట పాటలతో ఆనందో త్సాహా లతో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పిల్లలకు రేగు పండ్లు చెరుకు గడలు మొదలైనవి చిన్నారులు పై బోటికలు పోసి తాంబూలాలను బహుమ తులను పంచిపెట్టారు. అనంతరం వాసవి క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ రమ్య రమేష్ మాట్లాడుతూ హిందూ సాంప్రదాయంలో అతి ముఖ్యమైన అతి పెద్ద పండుగ సంక్రాంతి పండుగ అని ఈ పండుగను నాలుగు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించుకుని సంతోషాలతో గడపమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఉషా ప్రకాష్,సెక్రటరీ దీపిక బాలాజీ, ట్రెజరర్ కవిత కుమార్, సుధా,వాసవి క్లబ్ వనిత సభ్యులందరూ పాల్గొని ఎంతో చక్కగా ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు.

ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులర్పించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరంలోని గాండ్ల మిట్ట కూడలి వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పార్టీ అధ్యక్షులు చంగల్రాయల్ యాదవ్,కార్యదర్శి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ పేదల కోసం పార్టీ పెట్టి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు. నిరుపేదలకు పెన్నిధిగా నిలిచారన్నారు. పేద ప్రజల్లో యుగపురుషుడిగా పేరు సంపాదించుకున్న వ్యక్తిగా పేరు ఉందన్నారు. రామారావును దేవుడిగా చూస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిఎల్డిఏ చైర్మన్ తిరుమల నాథ్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి జనార్ధన్ రాజు, కిల్లర్ రైతు సంఘ అధ్యక్షులు నాగేశ్వరరాజు, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్ బిసి సంఘ అధ్యక్షులు రవి యాదవ్ టిడిపి నాయకులు వాసుదేవ రెడ్డి, పర్వేజ్, ధనంజయ వర్మ, దస్తగిరి, చంగల్ రాయులు, చందాని,సోము, నియాజ్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలి

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర-పలమనేరు:భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా పలమనేరు నియోజకవర్గం లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పలమనేరు సమీపంలోని కురపల్లిలో ప్రభుత్వం ఇచ్చిన జగనన్న కాలనీ నీ సిపిఐ నాయకులు సందర్శించారు. కాలనీలో ఇంటింటా తిరిగి లబ్ధిదారులతో మాట్లాడి వాళ్ళ కష్టాలను తెలుసుకున్నారు. ప్రతి లబ్ధిదారులకి కరపత్రాలు పంచుతూ జగనన్న ప్రభుత్వం ఇస్తున్న 1, 80, వేలు సాలడం లేదని వీటిపై అవగాహన కల్పించారు. నాయకులు కలిసిన మీదట జగనన్నదారులు నాయకులతో మాట్లాడుతూ... ఇంటి నిర్మాణం సింపుల్ గా నిర్మించుకోవాలన్నా కూడా ఒక్కొక్కరికి 6 నుండి 7 లక్షలు ఖర్చు అవుతున్నదని వారు తెలిపారు. నిర్మాణానికి కావలసిన సిమెంట్ మొదలుకొని ఇసుక కడగలరాళ్లు కమ్ములు కంకర రాళ్లు ఇటుక మేస్త్రీ లకు కూలీ రేట్లు పెరిగిందని సామాన్య నిరుపేదలు ఇల్లు కట్టుకోలేక చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఎక్కడికక్కడఇండ్ల నిర్మాణం పని నిలిచిపోతున్నదని నాయకుల వద్ద వాపోయారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి నిరుపేదల పట్ల నిజమైన చిత్త శుద్ధి ఉంటే ప్రతి లబ్ధిదారునికి 5లక్షల రూపాయలు మంజూరు చేసి ప్రభుత్వ చిత్త శుద్ధి నిరూపించుకోవాలన్నారు. జగనన్న కాలనీ లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసేంతవరకు ప్రభుత్వం పై పోరాటం ఆగదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గ సిపిఐ కార్య దర్శి మద్దెల సుబ్రహ్మణ్యం, పలమనేరు పట్టణ సిపిఐ కార్యదర్శి బుద్ర మంజునాథ్ బాబు, రామమూర్తి, గుర్రప్ప లతో పాటు పాల్గొన్నారు.

దొంగ ఓట్లు తొలగింపుతో కుప్పంలో చంద్రబాబు ఓటమి ఖాయం : ఎంపీ మిథున్ రెడ్డి

విశాలాంధ్ర - కుప్పం: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న ఎంపీ మిథున్ రెడ్డి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు కుప్పంలో వచ్చిన మెజారిటీ సగభాగం బోగస్ ఓట్లు ద్వారానే అని, బోగస్ ఓట్లు తోనే చంద్రబాబు మెజారిటీ 30 వేలు వచ్చిందన్నారు. కుప్పం నియోజకవర్గంలో చాలా బోగస్ ఓట్లు వుండటం తో ఎన్నికల కమీషన్ కు పిర్యాదు చేశాం అని, ఇప్పటికే ఎన్నికల అధికారులు కొన్ని దొంగ ఓట్లు ఓటర్ల జాబితా నుండి తొలగించడం జరిగిందని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో దొంగ ఓట్లు తొలగింపు తో చంద్రబాబు కుప్పం లో ఓడిపోవడం ఖాయం తో కుప్పం ప్రజలు భరత్ ను తప్పకుండా గెలిపిస్తారు అని మాకు నమ్మకం వుందన్నారు. కుప్పం లో 36 వేల బోగస్ ఓట్లు కు పైగా ఉన్నాయి, తప్పకుండా కేంద్ర ఎలక్షన్ కమీషన్ దృష్టికి సైతం తీసుకెళ్తాం, మునిసిపల్ ఎన్నికల్లో 55 శాతం ఓట్లు మాత్రమే పోల్ అయింది, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి దొంగ ఓట్లు వేయడానికి అధిక సంఖ్యలో కుప్పం వచ్చారు. ఒక పంచాయతీలో ఉండే వాళ్లకు మరొక పంచాయతీలో దొంగ ఓట్లు ఉన్నాయి, ఇదంతా చంద్రబాబు అసెంబ్లీ ఎన్నికల కోసం చేసినదే అన్నారు. లోకేష్ పాదయాత్ర గురించి మాట్లాడుతూ చంద్రబాబు లాగా లోకేష్ మాట్లాడితే ఊరుకునేది లేదు అని గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ భరత్, ఎంపీ రెడ్డప్ప, రెస్కో చైర్మన్ సెందిల్ కుమార్ ,ఏ.ఎం.సి చైర్మెన్ విద్యాసాగర్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, నాలుగు మండలాల వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని స్థానిక బస్టాండ్ యందు బుధవారం చిత్రపటానికి పూలమాలవేసి 27వ వర్ధంతిని చౌడేపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ చిట్టి నివాళులర్పించారు ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 1983లో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల్లోని ముఖ్యమంత్రి అయిన ఘనత ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచేలా తెలుగుదేశం పార్టీ స్థాపించారని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలోనూ తెలుగు సైనికులు ముందుకు రావాలని తిరిగి తెలుగుదేశం పార్టీని అత్యంత మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు హరీష్ ముని వెంకటప్ప వెంకటరమణ చంగల్ రాయలు సుబ్రహ్మణ్యం రమేష్ మరియు గంగులప్పా చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర- పలమనేరు: నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకలు మాజీ మంత్రి అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని మార్కెట్ కమిటీ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి ఆయన పూల మాలలు వేసి పూజలు చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్ ను మాజీ మంత్రి పునః ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ తీరును ఆయన ఎండగట్టారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కాగా స్థానికుల నుంచి విశేష స్పందన కనిపించింది.

ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరంలోని గాండ్ల మిట్ట కూడలి వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పార్టీ అధ్యక్షులు చంగల్ రావ్ యాదవ్ కార్యదర్శి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ పేదల కోసం పార్టీ పెట్టి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు. నిరుపేదలకు పెన్నిధిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిఎల్డిఏ చైర్మన్ తిరుమల నాథ్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి జనార్ధన్ రాజు, కిల్లర్ రైతు సంఘ అధ్యక్షులు నాగేశ్వరరాజు, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్ బిసి సంఘ అధ్యక్షులు రవి యాదవ్ టిడిపి నాయకులు వాసుదేవ రెడ్డి, పర్వేజ్, ధనంజయ వర్మ, దస్తగిరి, చంగల్ రాయులు, చందాని,, సోము, నియాజ్, తదితరులు పాల్గొన్నారు. రాజా వీధిలో కార్వేటినగరం రాజా వీధిలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. 20 24లు ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి ఘన విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, కుమార్, ప్రసాద్, వెంకటేష్, నారాయణరెడ్డి, గుర్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుఖ్యాతిని ప్రపంచానికి చాటిన వ్యక్తి ఎన్టీఆర్

విశాలాంధ్ర -బంగారుపాళ్యం : తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్ నాయుడు అన్నారు .బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆయన చిత్రపటానుంచి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ జయచంద్ర నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్, చిత్తూరు జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు కోకా ప్రకాష్, రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శి కుప్పాల మురళి, మండల పార్టీ ఉపాధ్యక్షులు కమల్ నాథ్ రెడ్డి, లోకనాథ నాయుడు. రఘు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు వాసుదేవ నాయుడు, నాగరాజు నాయుడు, హేమచంద్ర నాయుడు, టిఎన్ఎటియుసి అధ్యక్షుడు కొండేటి శివ, వాణిజ్య విభాగ అధ్యక్షుడు భాష్యం వంశీ చౌదరి, తెలుగు యువత అధ్యక్షులు రమేష్, జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు బుస్సా నాగరాజుగౌడ్, మైనార్టీ నాయకులు రాష్ట్ర మైనార్టీ కార్యవర్గ సభ్యులు రహంతుల్లా, పూతలపట్టు నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, చిత్తూరు పార్లమెంటు ముస్లిం మైనార్టీ సెల్ ఆరీఫ్, నాసిర్ ఖాన్, మండల మహిళా అధ్యక్షురాలు రా ధిక, దేవయాని, విజయ్ కుమారి, రాధాకృష్ణమనాయుడు. గొల్లపల్లి రమణ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవి, ఎస్టీ సెల్ అధ్యక్షులు చిరంజీవి, బీసీ సెల్ అధ్యక్షులు జానకిరామ్, నలగంపల్లి సర్పంచ్ చిన్నయ్య షీబ స్వామి దాస్, భాస్కర, చంద్రశేఖర్ రెడ్డి, తుంబపాలెం గురు స్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని కట్టడిచేసిన ధీరుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర - పలమనేరు :కాషాయంకట్టి కాంగ్రెస్ పార్టీని కట్టడిచేసిన ధీరుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని భారతీయజనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అబ్బూరి తాతయ్య నాయుడు అన్నారు.బుధవారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలను అలంకరించి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం తాతయ్య మాట్లాడుతూ 1982లో ఎన్టీఆర్ రాజకీయ పార్టీని స్థాపించి కేవలం 9నెలల కాలంలోనే రవిఅస్తమించని కాంగ్రెస్ పార్టీని మట్టికరిపించి ముఖ్యమంత్రి గా పీఠాన్ని అదురోహించి తెలుగుప్రజలను పాలించి అటు కేంద్రంలోని భారతీయ జనతాపార్టీకి కీలకమైన పాత్ర పోషించారు. కాషాయవస్త్రాలను ధరించి పరిపాలన చేసిన మొట్టమొదటి వ్యక్తి ఎన్టీఆర్ మాత్రమే జీవితంలో ప్రాపంచిక సుఖాన్ని త్యజించి తన జీతాన్ని కేవలం ప్రజాసేవకే అంకితం ఇచ్చిన ఎన్టీఆర్ ను తలుచుకోవడం అందరి కర్తవ్యం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలో ఎన్టీఆర్ కు ఘన నివాళి

విశాలాంధ్ర - కుప్పం : ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తెలుగు తమ్ముళ్లు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గుడిపల్లి మండల కేంద్రంలో తెదేపా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి, ద్రవిడ విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి కుడుపల్లి తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, పేదలకు ఆహారాన్ని పంచిపెట్టారు. మౌనం పాటించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రజల మధ్యలో లేకున్నా మా గుండెల్లో ఉన్నారని, ఎన్టీఆర్ అడుగుజాడల్లో ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త నడవాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు మునిరత్నం, సత్యేంద్ర శేఖర్, రాజకుమార్, నాను, గోపి, ప్రేమ్ కుమార్, త్రిలోక్, వెంకటేష్, బెటప్ప, రాజు, బాబు, సుబ్బు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచండి

విశాలాంధ్ర - పాలసముద్రం: మండలంలో బుధవారం నాడు ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో జరిగిన సమావేశంలో ఏపీడి సుబ్రమణ్యం మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు సంఖ్య పెంచాలని అదేవిధంగా కూలీలు అడిగిన వెంటనే వారికి పనులు కల్పించాలని అదేవిధంగా చెరువులు వాగులు గుర్తించి పనులకు అంచనా వేయాలని అదేవిధంగా రైతులతో మాట్లాడి పండ్ల మొక్కలు ఉద్యాన పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విద్యావతి ఏపీవో బాల ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణనాధుని సేవలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మరియు మాజీ మంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులతో కాణిపాకం విచ్చేశారు. వారిని ఆలయ కార్య నిర్వహణ అధికారి వెంకటేశు మరియు బిజెపి నాయకులు స్వాగతం పలికి, స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పెరుమాల్ సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు గురు గణేష్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జగదీష్ నాయుడు, యువ మోర్చా ఉపాధ్యక్షులు లక్ష్మి ప్రసాద్, జిల్లా మీడియా ఇంచార్జ్ రామభద్ర, ఐరాల మండల అధ్యక్షులు కుమార్, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నిత్య అన్నదాన పథకానికి విరాళం

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభువరసిద్ది వినాయక స్వామి దేవస్థానం నందు గల నిత్య అన్నదాన పథకానికి చిత్తూరు జిల్లా వి.కోట వాస్తవ్యులు జనార్దన్ రెడ్డి కుటుంబ సభ్యులు నిత్య అన్నదాన పథకానికి 1,00,116 రూపాయలు డిడి రూపంలో ఆలయ పర్యవేక్షకులు కోదండపాణి దగ్గర అందజేశారు. అతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్స్ ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు :తెలుగు వారి ఆరాధ దైవం యుగ పురుషుడు పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలను నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు కార్యకర్తలు బుధవారం రోజున గోకుల్ సర్కిల్ నందు ఎన్టీఆర్ విగ్రహమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆసూరి బాలాజీ మాట్లాడుతూ పార్టీని స్థాపించి 9 నెలల కాలంలోని పార్టీని అధికారంలోకి తెచ్చి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రత్నమ్మ సివిరెడ్డి సుబ్రహ్మణ్యం రాజు మాధవరెడ్డి మోహన్ రెడ్డి కేశవ మూర్తి రామయ్య దేశాధి ప్రకాష్ రమేష్ అల్తాఫ్ నౌషాద్ చంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర - గంగాధర్ నెల్లూరు : మండలంలోని బస్టాండ్ కూడలిలో బుధవారం నాడు ఎన్టీఆర్ వర్ధంతిని తెలుగుదేశం పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు స్వామి దాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పెన్నిధి ఎన్టీ రామారావు అని పేదల కోసం రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని తీసుకువచ్చిన ఘనత ఆయదేనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవ సుందరం వెంకటేష్ నాయుడు అశోక్ నాయుడు చిదంబరం జీవరత్నం నీరజాక్షలు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సార్వభౌముడి వర్ధంతి

విశాలాంధ్ర - పాలసముద్రం : మండలంలో ఎన్టీ రామారావు 27వ వర్ధంతి సందర్భంగా మండల తెలుగుదేశం నాయకులు ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన ఒక యుగపురుషుడని ఆంధ్రుల ఆరాధ్య దైవమని ఆడపడుచుల కు అన్నని పేదలకు అండగా ఉన్న వ్యక్తి అని అలాంటి వ్యక్తి మన మధ్యలో లేకపోవడం మనకు తీరని లోటు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్ రాజు నాగరాజు జగన్నాథ రాజు సాంబశివన్ తదితరులు పాల్గొన్నారు

చిత్తూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లా కేంద్రం చిత్తూరు నగరంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 27వ వర్ధంతి వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని పలుచోట్ల ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెల్లో పండ్లు పంపిణీ చేయడంతో పాటు, తెలుగు యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను నిర్వహించారు, అన్న క్యాంటీన్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు పులివర్తి నాని, మాజీ మేయర్ కటారి హేమలత, దేశం నేతలు సురేంద్ర కుమార్ కోదండ యాదవ్ సుబ్రి తదితరు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా తారకరామారావు వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం :మండల కేంద్రంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలను తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు లోకనాథం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని చవటగుంట, పచ్చికాపల్లం కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పచ్చికాపల్లం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్, బట్టె చాణిక్య ప్రతాప్, యూనిట్ ఇంచార్జీ చంగలరాయులు రెడ్డి, టిడిపి బీసీ దాసరి సాధికార సమితి చిత్తూరు జిల్లా పార్లమెంట్ కన్వీనర్ కోలా జయచంద్ర, వెంకటరమణ రెడ్డి, శివరాం యాదవ్, గురవయ్య మోహన్ యాదవ్, మోహన్ యాదవ్ ,రజనీకాంత్,చిట్టెమ్మ, వెంకటాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తెలుగు ప్రజల ఆరాధ్య దైవమని రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు రామనాథం నాయుడు అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు, కొత్తపేటలో బుధవారం టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, ఉపాధ్యక్షుడు ఇనాయ్ తుల్లా,ఎంపీటీసీ మునికృష్ణమనాయుడు, నాయకులు సుబ్బారెడ్డి, మురళీధర్ నాయుడు, గోపి నాయుడు, నూర్ భాషా, నారాయణ స్వామి నాయుడు, నాగరాజు, అన్సర్ భాష, అశ్రుప్, రామకృష్ణమ నాయుడు, రవి, రమేష్, సుదర్శన్ నాయుడు, యుగంధర్, బాబు, సర్దార్, సుబ్రహ్మణ్యం నాయుడు, మునీంద్ర , పరందామనాయుడు సాగర్ ,శివ, తదితరులు పాల్గొన్నారు.

సీతారాంపేట, ఏర్పేడు, మేర్లపాకు భూములకు...

తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలి: సిపిఐ

విశాలాంధ్ర - ఏర్పేడు : సీతారాంపేట నుండి మేర్లపాకం దాకా ప్రభుత్వాలు హైవే రోడ్లను నిర్మిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే దీనిని సిపిఐ పార్టీ కూడా స్వాగతిస్తుంది. అయితే సీతారాంపేట నుండి మేర్లపాకం దాక భూములు ఇచ్చిన రైతులను మోసం చేస్తే మాత్రం చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని బుధవారం ఉదయం 11 గంటలకు సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ప్రభుత్వానికి హెచ్చరిక తెలిపారు. రైతులు పడుతున్న బాధలు విని ప్రభుత్వానికి ఒక్క మాట గుర్తు చేశారు. రైతుల జోలికొచ్చిన బిజెపి ప్రభుత్వానికి ఏ గతియితే పట్టిందో అదే గతి మన రాష్ట్ర ప్రభుత్వానికి కూడా పడుతుందన్నారు. నేషనల్ హైవే రావడం వల్ల ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుందని 180 ఎకరాలు ప్రభుత్వానికి అందజేస్తే ప్రభుత్వమేమో 2013 భూమి రేటు ధర ప్రకారం రైతులకు నష్టపరిహారం కట్టిస్తామనడంలో కొంచమైన అర్థం ఉందా అని ప్రశ్నించారు. మీరమ్మేటప్పుడైతే ఈ దినము రేటు ఎంతుందో అంతనా రైతుల భూ ములు కొనుక్కోవాలంటే 2013 లెక్కల కొద్దిగైనా ఈ ప్రభుత్వాలకు బుద్ధుందా అని హేళన చేశారు. ఏ మాత్రం రైతులపట్ల ప్రభు త్వాలకి చిత్తశుద్ధి ఉంటే 2023 ప్రకారం వారి భూమి రేటు ఎంత అయితే ఉంటుం దో అంత రేటు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్‌చేశారు. అదేవి ధంగా ఇప్పుడు పండించుకుంటున్న భూము లకు నీరు రావడానికి ఉన్న కాలువలు అన్నిటిని కూడా పూర్తిగా మూసి వేశారు. ప్రభుత్వాలకి ఇదెక్కడి న్యాయ మన్నారు. రైతులు మాకు అన్యాయం జరిగిందని కోర్టుకు వెళితే వారు ఈ నెల 27 వరకు ఎటువంటి నిర్మాణాలు కూడా జరగకూడదని ఆదేశాలు జారీ చేసిన ప్పటికీ రైతు లను పోలీసుల చేత భయ భ్రాంతులకు గురి చేస్తూ వారిని ఇబ్బంది పెట్టడం మానుకోవాలని ప్రభుత్వానికి హెచ్చరిక తెలియజేశారు .ధర్నా అనంతరం తిరుపతి జిల్లా కలెక్టర్‌తో రైతులు ప్రజాసం ఘాల ఆధ్వర్య ంలో మెమో రండం ఇచ్చి తిరుపతి జిల్లా కలెక్టర్‌కి చర్చలు జరిపారు అనంతరం సిపిఐ నాయకులతో కలెక్టర్ గారు మాట్లా డుతూ రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేయ దానికి అదేవిధంగా గ్రామాల్లో కమిటీ సభలు నిర్వహించి రైతుల అభిప్రా యాలను స్వీకరిస్తామని తెలియ జేశారు కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్ కే రాధాకృష్ణ నాయకులు ఎస్ డి రవి, ఎస్.శివ కేవైరాజా సిహెచ్ శివ రైతు సంఘం నాయకులు శ్రీనివాస్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు ఉదయ్ కుమార్ బండి చలపతి రామకృష్ణ ప్రమీల రాజేశ్వరి విజయ అఖిల మహేంద్ర ఏపీ బాల రైల్వే బాల వెంకటేష్ రైతులు సిపిఐ నాయకులు మురళి బాలాజీ మనీ మహేంద్ర ఈశ్వర్ నాగమణి శీను బాలాజీ సరిత గోపాల్ రజిని సంతోష్ ప్రసాద్ యమునా మణికంత తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు ఎన్టీఆర్ : హేమలత

విశాలాంధ్ర- సత్యవేడు: టిడిపి వ్యవస్థాపకుడు, తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు ఎన్టీఆర్ అని సత్యవేడు మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ హేమలత పేర్కొన్నారు.ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరిం చుకుని బుధవారం స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణలో టిడిపి నాయకులు,పార్టీ కార్యకర్తలతో కలిసి ఎన్టీ ఆర్ చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా హేమలత మాట్లాడుతూ ఎన్టీఆర్ తన అద్భు తమైన నటనతో కళామతల్లిని మురిపించార న్నారు. అదేవిధంగా తన అద్భుతమైన పాలనతో ఆంధ్రప్రదేశ్లో రామరాజ్యాన్ని మరిపించారన్నారు .రెండు రూపాయలకే కిలో బియ్యం,పక్కాఇళ్లు,సగంధరకే చేనేత వస్త్రాలు, వితంతువులకు,వృద్ధులకు పింఛన్ల పంపిణీ వంటి వినూత్న సంక్షేమ పథకాలకు ఎన్టీఆర్ ఆద్యుడు అని తెలిపారు.ఎన్టీఆర్ స్ఫూర్తిని నేటి తరం నాయకులు అలవర్చుకోవాలని సూచించారు.స్థానిక గాంధీ విగ్రహం వద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం అన్నదానం నిర్వహించి తదుపరి మన్నారుపోలూరులోని ఎన్టీఆర్ కాలనీలోని గిరిజన వాసులకు చీరలను పంపిణీ చేశారు .సూళ్లూరుపేట ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని గిరిజన కాలనీలో పేదలకు చీరలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి అన్నారు. ఈ చీరలను చిట్టేటి పెరుమాళ్ళు విరాళాధాతగా అందజేశారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి నేటికీ పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఘనత ఎన్టీ రామారావుకి దక్కిందని తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి అన్నారు. గిరిజన కాలనీలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయ కులు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరసా వెంకటరత్నం పార్టీ నాయ కులు తిరువూరు సుధాకర్ రెడ్డి,దేవా రెడ్డి సుధాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంటరీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టేటి పెరుమాలు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మన డాక్టర్ మస్తాన్ చారిటబుల్ ట్రస్ట్ నందు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లా,వెంకటగిరి టౌన్ పాలకేంద్రం శ్రీ రాధాకృష్ణ మందిరం పక్కన ఉన్న మన డాక్టర్ మస్తాన్ చారిబుల్ ట్రస్ట్ లో శ్రీ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ గారు టెంకాయకొట్టి,చిత్రమటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.పేదవాడికి పట్టెడ అన్నం కోసం కిలో రెండు రూపా యలు బియ్యం పథకం వృద్ధాప్య పింఛన్లు పక్కా ఇల్లు ఆడ, బిడ్డకు ఆస్తిలో ఆస్తులు సమాన హక్కు దేశంలోనే మొట్టమొ దటిసారిగా ప్రవేశ పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని జాతీయ స్థాయిలో నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన ఆంధ్రుడు ఎన్టీఆర్.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టనాయ కులు, కార్య కర్తలు, అభిమానులు,డాక్టర్ మస్తాన్ యాదవ్ గారు స్నేహితులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర - తిరుపతి : మున్సిపల్ కార్మిక సమస్యలను పరిశీలను పరిష్కరించండ అని వైఎస్ఆర్సిపి వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ రామ్ కుమార్ రెడ్డి కార్మిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు జాన్ రామ్ కుమార్ రెడ్డి గారిని సాల్వలతో సగవరంగా సత్కరించారు అనంతరం కార్మిక నాయకులు జాన్ తో కార్మిక సమస్యలను కుమార్ రెడ్డి గారు తెలుసుకొని అక్కడున్న కమిషనర్ గారికి సమస్యలు వెంటనే పరిష్కరించండి ఆయన మాట్లాడారు అనంతరం మున్సిపల్ కార్మికులు నాయకులు కమిషనర్ వెంకటరామయ్యగారిని మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి కార్మిక సమస్యలను వివరించి చెప్పారు మున్సిపల్ కమిషనర్ కార్మిక సమస్యలు వెంటనే స్పందించి అధికారులను పిలిపించి అనేక దినాలను సాగిపోయినటువంటి అరియర్స్ వేతనాలు వివరణ ఈపీఎఫ్ బకాయిలు అన్ని తెలుసుకొని వెంటనే వీటిని పెండింగ్ లేకుండా అమలు చేసే దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఏఐటీయూసీ యూనియన్ ప్రధాన కార్యదర్శి బాలాజీ. నాయకులు పులి రవికుమార్. నరేష్ మునిరాజా. అశోక్ కందప్ప.సుభాషిని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా వర్శిటిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వ్యవస్థాపకులు, నటుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని బుధవారం వర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపాలనా భవనం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజని మాట్లాడుతూ మహిళలకు విద్య ప్రాముఖ్యతను గుర్తించి 39 సంవత్సరాల ముందర ఎన్టీఆర్ ఈ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రిజిస్ట్రార్ ఆచార్య డి.ఎం. మమత, డిప్యూటీరిజిస్ట్రార్‌డాక్టర్‌గీతావాణి, ఇంజనీర్ శ్రీనివాసులు, ఆచార్య సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రికి కోలాటంకు అవకాశం కల్పించండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వచ్చే నెల 13నుంచి నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా కోలాటం, భజనకు అవకాశం కల్పించాలని తొట్టంబేడు మండలం పూడి హరిజనవాడ వాసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు బుధవారం తొట్టంబేడు మండలం వైసీపీ ఇన్ ఛార్జి బియ్యపు పవిత్రారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. మహా శివరాత్రి పర్వదినాన కోలాటం, భజన చేయడానికి శ్రీ వేమాలమ్మ నాట్యమండలి తరఫున అవకాశం కల్పించాలని కోరారు. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూడి గ్రామ వైసీపీ ఇన్ ఛార్జి చెరకు నరసింహనాయుడు, బుజ్జిరెడ్డి, నాగరాజు, తాళ్లూరు మురళి, సాయి ప్రసాద్, బాలు, హరీష్, చెంగయ్య భజన గురువు చిన్న ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ ముత్యాలమ్మ కొండ చుట్టు కార్యక్రమం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : వైభవంగా శ్రీ ముత్యాలమ్మ కొండ చుట్టు కార్యక్రమం తిరుపతి రూరల్ దుర్గ సముద్రం గ్రామంలో సుమారు 300 సంవత్సరాల చరిత్ర కలిగియున్న గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి కొండచుట్టు కార్యక్రమం కనుమ పండుగను పురస్కరించుకుని అత్యంత వైభవంగా జరిగింది. కొండ చుట్టూ కార్యక్రమంలో భాగంగా దప్పుల వాయిద్యాలు భజనల కోలాటాలతో అమ్మవారు దుర్గ సము ద్రం, అచ్చన్న ఇండ్ల గ్రామాలలో రథం పై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉభయ దారులు మరియు ఆలయ కార్య నిర్వాహకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

37 కింద పెన్షన్ రివిజన్ జరగాలి

బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ ఆఫీస్ ముందు ధర్నా

విశాలాంధ్ర - తిరుపతి : ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ పెన్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆల్ ఇండియా నాయ కులు ఇచ్చిన పిలుపుమేరకు ధర్నా ప్రోగ్రామ్ బిఎస్ ఎన్ఎల్ జనరల్ మేనేజర్ ఆఫీస్ ముందు రెండవ రోజైన 18 జనవరి 2023న జరిగినది ఈ కార్యక్రమమునకు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కర్లపూడి గోవింద్ స్వామి హాజరైనారు అక్టోబర్ 2020 జరిగిన చర్చల్లో 37 ఏ లో బిఎస్ఎన్ఎల్ లో పదవీ విరమణ చేసిన వారికి 37 కింద పెన్షన్ రివిజన్ జరగాలి కానీ ఈ మధ్యకాలంలో బిఎస్ఎన్ఎల్ సంస్థ లాభ బాటలో జరగడం లేదని పే రివిజన్ ఆపుదల చేశారు కానీ పెన్షన్ రివిజన్ కు బిఎస్ఎన్ఎల్ కంపెనీ లాభాలకు సంబంధం లేదు. పెన్షన్ కాంట్రిబ్యూషన్ పండు కింద ప్రతి ఉద్యోగస్తులు దగ్గర కొంత రికవరీ చేయడం జరుగుతుంది ఆ పెన్షన్ కాంట్రిబ్యూషన్ పండు నుండి పెన్షన్ సదుపాయము కానీ పెన్షన్ రివిజన్ కానీ కేంద్ర ప్రభుత్వంలో జరిగినట్లుగా బిఎస్ఎన్ఎల్ సంస్థలు కూడా జరగాలి ఇప్పుడు కేంద్ర ప్రభుత్వము ఆరోజు జరిగిన అగ్రిమెంటు తుంగలో పెట్టి పెన్షన్ రివిజన్ జరపడం లేదు అనేక పర్యాయములు యూనియన్ నాయకులు చర్చలు జరిపిన ఫలితం లేని కారణంగా ఈ రెండు రోజుల ధర్నా ప్రోగ్రాం పిలుపు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంనకు ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ పెన్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ అడిషనల్ జిల్లా కార్యదర్శి గుర్రప్ప ఆల్ ఇండియా పెన్షన్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వెంకటయ్య సుధాకర్ నాగరాజు నాయుడు వీరితోపాటు 60 మంది సభ్యులు పాల్గొనడం జరిగినది ఇప్పటికీ సమస్య పరిష్కారం కాని పక్షమున ఫిబ్రవరి నెలలో తదుపరి కార్యక్రమము అమర నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుంది దానికి ఏఐటీయూసీ జిల్లా సమితి బిఎస్ఎన్ఎల్ పెన్షన్ దారులకు అన్ని విధములుగా ముందుండి కార్యక్రమం జయప్రదం చేపిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమమునకు వచ్చిన ప్రతి సభ్యులకు ఏఐటీయూసీ జిల్లా సమితి విప్లవ అభివందనములు తెలియజేస్తున్నది.

పేద,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

తిరుపతి నగర 19వ డివిజన్ అధ్యక్షుడు శ్రీరాములు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పేద,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని తిరుపతి నగర 19వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు శ్రీరాములు తెలిపారు. బుధవారం ఎంఆర్ పల్లి పాత అన్న క్యాంటీన్ ఆవరణలో ఎన్టీఆర్ చిత్రపటానికి 27వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి, కొబ్బరి కాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ తిరుపతి పవిత్ర పుణ్యక్షేత్రంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు.ఒక్క రూపాయి కిలో బియ్యాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు.బడుగు బలహీన వర్గాలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించడం జరిగిందని తెలియజేశారు.జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశం చేశారని,సంక్షేమ పథకాలతో సమ సమాజ స్థాపన ఎన్టీఆర్ బాటలు వేశారన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మునికృష్ణారెడ్డి మధు,తరుణ, తేజస్విని బాబు,గంగులయ్య,కిరిటీ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో అనీమియా రోగులు లేకుండా చూడాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర- సత్యవేడు: మండలంలో అనీమియా రోగులు లేకుండా చూడాలని సత్యవేడు ఎంపీడీవో బాలగణేష్ కోరారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భవతులు, అనీమియా వంటి పలు అంశాలపై అంగన్వాడి, ఏఎన్ఎంలకు అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీవో బాలగణేష్ మాట్లాడుతూ రతహీనతతో బాధపడే రోగులు మండలంలో ఎక్కడ కనిపించరాదన్నారు.దీంతోపాటు వయసు 0-5 ఏళ్లలోపు పిల్లలు వివరాలను సేకరించి ప్రతి సచివాలయంలోనూ నోటీస్ బోర్డ్లో అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ఏఎన్ఎంలపై ఉందన్నారు. ఈ అవగాహన సదస్సులో అంగన్వాడీ కార్యకర్తలు,ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదుపై జనవరి 19 నుంచి ప్రత్యేక శిబిరాలు

విశాలాంధ్ర- సత్యవేడు: ఆధార్ నమోదుపై జనవరి 19 నుంచి 24వ తేదీ వరకు ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్టు సత్యవేడు ఎంపీడీవో బాలగణేష్ పేర్కొన్నారు.జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక శిబిరాలు జరుగుతుందన్నారు.ఇందులో భాగంగానే మండలంలో పెద్దఈటిపాకం సచివాలయంలో జనవరి 19 నుంచి 21 వరకు,రాజగోపాలపురం సచివాలయంలో జనవరి 23 నుంచి 24 వరకు ఆధార్ నమోదుపై ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఆయా పంచాయతీ సెక్రటరీల పర్యవేక్షణలో సంబంధిత డిజిటల్ అసిస్టెంట్ ఆధార్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉందన్నారు.ఈ నేపథ్యంలో ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరంలో ముఖ్యంగా వయసు అయిదు నుంచి 15 సంవత్సరాలు వారికి ఆధార్ కార్డు నమోదు, చిరునామా,ఫోటో నమోదు చేయడం, దీంతోపాటు ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ అనుసంధానం, ఆధార్కార్డు వేలుముద్ర నమోదు చేయడం వంటివి చేసుకోవచ్చని ఆయన వివరించారు.ఈ అవకాశాన్ని ఆయా సచివాలయ పరిధిలోనే ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఉదయం 9 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఆధార్ నమోదు ప్రత్యేక శిబిరం కొనసాగుతుందన్నారు.

ఆధార్ రెన్యూవల్ చేసుకోండి

విశాలాంధ్ర-కోట: మండలంలోని వెంకన్నపాలెం,సిద్ధవరం,గోవిందపల్లిపాలెం, కర్లపూడిగ్రామాలలో ఈనెల 19వ తేదీ నుండి 24వతేదీ వరకు ఆధార్ రెన్యువల్ అవకాశం కల్పిస్తున్నామని ఎంపీడీవో భవాని పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆమె మాట్లాడుతూ 19వ తేదీ నుండి 24వతేదీ వరకు వెంకన్నపాలెం,19,20 తేదీలలో సిద్ధవరం 21వతేదీన గోవిందపల్లిపాలెం,23,24 తేదీలలో కర్లపూడి గ్రామంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

మూలనత్తంలో డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసిన మంత్రి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు మండల పరిధిలోని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా నగరి మండలం తెరణి పంచాయతి మూలానత్తం గ్రామంలో 20లక్షల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ పనులకు బుధవారం భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నగరి ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, రాష్ట్ర డైరెక్టర్లు , కమిటీ చైర్మన్లు, సభ్యులు, వైస్సార్సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా



వైసీపీ యువ నేతను కోల్పోయింది : మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: సత్తి వేడు నియోజకవర్గంలో ఓ మంచి బిసి యువ నేతను కోల్పోయామంటూ రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి అన్నారు. మండలంలోని వివిస్పురం పంచాయతీ పరిధిలో వేణుగోపాలపురం గ్రామంలో బుధవారం బిసి యువ నేత మాజీ మండల పార్టీ కన్వీనర్ చిట్టి బోయిన గోపి యాదవ్ మృతదేహాన్నిలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే వరప్రసాద్ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధు సూదన్ రెడ్డి, తమిళనాడు గుమ్మిడిపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే, శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీ కాళహస్తి డివిజన్ డీఎస్పీ విశ్వనాథ్ వన్ టౌన్ సిఐ అంజూ యాదవ్, బి ఎన్ కండ్రిగ సిఐ విక్రమ్ ఆయన మృతదేహానికి నివాళులర్పించారు, ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ మంచి బీసీ యువ నాయకుడును కోల్పోవడం పార్టీకి తీవ్రమైన నష్టం వాటిలిందన్నారు గోపి యాదవ్ కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటాయని పెద్దిరెడ్డి హామీ ఇచ్చారు, తాడిపర్తి నియోజకవర్గం పరిశీలకులు బీరేంద్ర వర్మ నియోజకవర్గం ఇరువైపుల నుండి మండల స్థాయి నాయకులు,కార్యకర్తలు ఇతర నియోజకవర్గ నేతలు నివాళులర్పించారు. బిఎన్ కండ్రిగ మండల వైఎస్సార్ సీపీ నాయకులు సింగిల్ విండో చైర్మన్ హరినాథ్‌రెడ్డి, జొన్నల గోపాల్ రెడ్డి, బి ఎన్ కండ్రిగ పంచాయతీ ఉప సర్పంచ్ కే ఎం రాజ, కాటూరు ఎంపీటీసీ ఎన్‌రవి,సర్పంచ్‌లు ఎంపీటీసీలు, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయుడు, ఎంపీడీవో త్రివిక్రమరావు, సచివాలయం సిబ్బంది, తదితరులు నివాళులర్పించారు.

పేద ,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

విశాలాంధ్ర - పెళ్లకూరు : మండలంలోని కొత్తూరు పార్టీ కార్యాలయం వద్ద పేద ,బడుగు ,బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య తెలియజేశారు. కొత్తూరు పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి 27వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. రెండు నిమిషాల పాటు మానవత్వం చేసి తర్వాత ఎన్టీఆర్ జోహార్ అంటూ నినాదాలు నినాదాలు తెలియజేశారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం మనందరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దేవ రెడ్డి నాగేందర్ రెడ్డి, శేఖర్ నాయుడు, కల్వకోలు మునేష్, ప్రసాద్ నాయుడు,మోహన్ నాయుడు, హరి నాయుడు, యుగంధర్, పరుశురాం, వేలూరు రమణయ్య, అమావాస్య శివ, మురళి నాయుడు, కేవీ నాయుడు , గోపాల్ రెడ్డి, గంగా బత్తిన రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

నందమూరి తారక రామారావు బాటలో నడుద్దాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగు జాతి ఆత్మ గౌరవం కోసం నిరంతర పోరు చేసిన తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు బాటలో నడుద్దామని దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ, తిరుపతి పార్లమెంటు మహిళా విభాగం అధ్యక్షురాలు చక్రాల ఉష పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరించుకుని చక్రాల ఉష ఆధ్వర్యంలో బుధవారం శ్రీకాళహస్తి పట్టణం భరద్వాజతీర్థం సమీపంలోని అంబలిస్వామి ఆశ్రమం వద్ద పేదలకు అన్నదానం నిర్వహించారు. మొదట దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బొజ్జల బృందమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ, చక్రాల ఉష మాట్లాడుతూ... తెలుగు జాతి ఆత్మ గౌరవానికి ప్రతీకగా... చరిత్రలో నిలిచిపోయే సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన మహా నుభావునిగా నందమూరి తారక రామారావు నిలిచి పోయారన్నారు. .ప్రతి తెలుగు బిడ్డ గుండెలో ఎన్టీఆర్ స్థానం శాశ్వతం అన్నారు. రామారావు ముఖ్యమంత్రి అయిన వెంటనే రూ. 2లకే కిలో బియ్యం పథకం ప్రవేశ పెట్టి చరిత్ర సృష్టించారన్నారు. ఆయన ఆశయాలు బ్రతకాలంటే మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావాలన్నారు. అందుకు ప్రతి కార్యకర్త ఒక్కో సైనికుడై పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నేతలు రేణుకదేవి, శ్రీలక్ష్మి, దుర్గ, ఊహ, కుమారి, మునిరాజమ్మ, చంద్రకళ, జయశ్రీ, చంద్రముని, సరోజ, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

శనీశ్వరస్వామికి తైలాభిషేకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వెలసిన శనీశ్వరస్వామికి బుధవారం తైలాభిషేకం వైభవంగా నిర్వహించారు. మకరరాశి నుంచి కుంభరాశి లోనికి శనీశ్వరస్వామి ప్రవేశించిన సందర్భంగా ఈ ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగా స్వామివారికి మంచి నూనె, పాలు, పెరుగు, తేనె, పంచామృతం, విభూది, నారికేళ జలాలు ,కుంకుమ, కలశ జలాలతో తైలాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి శాసనసభ్యుల సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

వాయులింగేశ్వరుని సేవలో ఉపాధి హామీ డైరెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని బుధవారం ఉపాధి హామీ డైరెక్టరు చిన్న తాతయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దక్షిణ గోపురం వద్ద వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో సతీష్ మాలిక్, ఉపాధి హామీ అంబుడ్స్ పర్సన్ రాసరాయనాయుడు, ఏపీడి ప్రేమ్ కుమార్, ఏపీఓ కృష్ణయ్య, ఈసీ మునిశేఖర్, టీఏలు మునిబాబు, నాగరాజు,స్వామిదాస్,గోవర్ధన్, హరికృష్ణ, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

నందమూరి తారక రామారావు సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సేవలు చిరస్మరణీయమని ఆ పార్టీ మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు అన్నారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకలు బుధవారం తొట్టంబేడు మండలం ఇలగనూరులో గాలి మురళీనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టెంకాయలు కొట్టి ఎన్టీఆర్ అమర్ రహే అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గాలి మురళీనాయుడు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల వ్యవధిలోనే అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుం దన్నారు. రూ. 2లకే కిలో బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, సగం ధరలకే చీరలు, దోవతులు అనే నినాదంతో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరో హించిన మహా వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకు లు చంద్రారెడ్డి, భాస్కర్ నాయుడు, మాజీ సర్పంచ్ భాస్కరయ్య, మునిరత్నం, మధు నాయుడు, తాత య్య, యువ నాయకులు పవన్, జగదీష్, నితీష్, భరత్, సుశేఖర్ నాయుడు, బత్తెమ్మ, రామచంద్ర నాయుడు, పెంచలయ్య, శంకర్ నాయుడు, మోహన్, ప్రభాకర్ నాయుడు, రాజేష్, సునీల్, మెరిమి వెంకటసుబ్బయ్య, ఫాల్గుణ, సుబ్రహ్మణ్యం, గున్నయ్య, చెంచయ్య, గురవయ్య, కుప్పయ్య, పురుషో త్తమ నాయుడు, ప్రభాకర్, వెంకటరత్నం, రామానాయుడు, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి పలు సూచనలు చేసిన నేదురు మల్లి

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా పార్టీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరిలోని వెంకటగిరి మున్సిపల్ కార్యాలయమును సందర్శించి మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.